క్లుప్తంగా

మంచిచేసే ప్రభుత్వానికి మద్దతుగా నిలవండి



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

రాయదుర్గం (డి హీరేహాళ్): మంచిచేసే ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలవాలని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి కోరారు. మంగళవారం డీ హీరేహాళ్ మండలంలోని తిమ్మలాపురం, నాగలాపురం, సోములాపురం, ఎస్‌ఆర్‌కోటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కన్వీనర్ వన్నూర్‌స్వామి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రానాథ్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు బసవరాజు, సర్పంచులు సుదర్శనరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మల్లికార్జున, నాగరాజు, పరమేష్, ఎంపీటీసీ సురేష్, గోవిందు, నాయకులు పాటిల్ సందీప్, సురేష్ యాదవ్, ఆనంద, వన్నూర్‌స్వామి, శివకుమార్, నారాప్ప, గన్నిగౌడ, అంజిరెడ్డి, మేఘనాథరెడ్డి, గంగిరెడ్డి, ప్రభాకర్, హనుమంతరెడ్డి, శ్రీరామ, ఉమ, లక్ష్మికాంతారెడ్డి, గడ్డం రవి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం

శెట్టూరు: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎన్నిల్లో ఎలా ముందుకు వెళ్లాలి, బూత్ లెవెల్‌లో ఎవరెవరు పని చేయాలి తదితర విషయాలు చర్చించారు. కార్యక్రమంలో నాయకులు బొమ్మజ్జి రమేష్, రామకృష్ణ, తిప్పేస్వామి, ఎమ్మెస్ రాయుడు, వీరాంజనేయు లు, మహాబలి, వీరభద్రప్ప, రామాంజనేయు లు, రాజశేఖర్ రెడ్డి, గోపి, నాగేంద్ర, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

ఉరవకొండ: ఇంద్రావతి, మోపిడి గ్రామాల్లో కురుబ సంఘం నేతలు మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కొడిగి గోవిందు మాట్లాడుతూ అన్నివర్గాల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. విద్య, వైద్య రంగాల్లో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. నాయకులు చిన్నభీమా, కురుబ ప్రకాష్, ఇంద్రావతి సర్పంచ్ వెంకటేష్ పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడిని జయించాలి



రాకెట్లలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రముఖ మానసిక వైద్య నిపుణులు

ఉరవకొండ: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలని ప్రభుత్వ మానసిక వైద్య నిపుణుడు విశ్వనాథ్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం రాకెట్ల ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో విద్యార్థులకు పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలన్న దానిపై అవగాహన కల్పించారు.

నిద్ర – ఆరోగ్యంపై ప్రభావం అవగాహన: రాకెట్ల పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ పావనితో కలిసి ప్రశాంతమైన నిద్ర...ఆరోగ్యం అనే అంశంపై మానసిక వైద్యనిపుణుడు డాక్టర్ విశ్వనాథ్‌రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ, పాఠశాల హెచ్‌ఎం షకీలా పాల్గొన్నారు.

ప్రజల దాహార్తి తీర్చడమే ధ్యేయం

బొమ్మనహాళ్: గ్రామాల్లో ప్రజల దాహార్తి తీర్చడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు లోకేష్, వైస్ ఎంపీపీ కందేపల్లి రమేష్ అన్నారు. మండలంలోని తారకాపురంలో తాగునీటి సమస్యలను తీర్చడానికి కిలోమీటర్ మేర కొత్త పైప్‌లైన్ వేయడానికి పనులను మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ తిప్పేస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు వన్నూరుస్వామి, దర్గన్న, గోవిందు, వన్నూరుస్వామి, వడ్డే పంపాపతి, గురుస్వామి, మాలింగ, జంబన్న, బోగేష్ గౌడ్, జగదీష్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం



ప్రచారం చేస్తున్న చందనాశివాజీ

బ్రహ్మసముద్రం: వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అన్ని విధాలా న్యాయం చేశారని పార్టీ మహిళా నాయకురాలు చందన శివాజీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అంబేడ్కర్ కాలనీలో జెడ్పీటీసీ ప్రభావతి, సర్పంచ్ పూజతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందాయన్నారు. జగనన్న హయాంలో పేదలకు జరిగిన మేలును వివరించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల నాయకులు దేవపుత్ర, ఏసేప్, ఆనంద్, శాంతకుమార్, జానీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలు మృతి

బ్రహ్మసముద్రం : మండలంలోని అజ్జయ్యదొడ్డికి చెందిన బొమ్మయ్య, రామాంజనేయులు అనే కాపరులకు చెందిన ఆరు గొర్రెలు, ఏడు మేకలు విషద్రావకం కలిసిన నీరు తాగి మృతి చెందాయి. పశు వైద్యాధికారి నవీన్ కుమార్ పరిశీలించారు.

ఇన్‌పుట్ సబ్సిడీతో రైతుకు భరోసా

- రైతు ఖాతాలకు పెట్టుబడి రాయితీ
- 82,360 మంది రైతులకు రూ.134.02 కోట్లు విడుదల
- నేడు బటన్‌నొక్కి జమ చేయనున్న సీఎం వైఎస్ జగన్



గత ఖరీఫ్‌లో ఎండిపోయిన వేరుశనగ పంట (ఫైల్)

రాయదుర్గం: అన్ని వర్గాల సంక్షేమాన్ని కోరుకునే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి..అన్నదాతలకూ కష్టకాలంలో వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. రైతుకు దక్కాల్సిన ప్రయోజనాలు ఎప్పటికప్పుడు అందిస్తున్నారు. చంద్రబాబు పాలనలో పంటనష్టపోతే రైతులు మరింత కుంగిపోయేవారు. అధికారులు లెక్కలేసి పంపడం తప్పా.. పరిహారం ఎప్పుడొస్తుందో చెప్పలేని పరిస్థితి. దీంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగి నిరుత్సాహానికి గురైన సందార్భాలు ఎన్నో ఉన్నాయి. 2023 ఖరీఫ్‌లో వాతావరణంలో మార్పుల కారణంగా వరుణుడు ముసుగేశాడు. విపత్తులు వచ్చి పంట నష్టపోయిన రైతన్నకు పెట్టుబడి రాయితీ (ఇన్‌పుట్ సబ్సిడీ) అందిస్తూ రైతు పక్షపాతిగా నిలుస్తున్నారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లోని 2023 ఖరీఫ్ లో వర్షాధారంగా సాగుచేసిన పంటల్లో 93,966 హెక్టార్లు దెబ్బతిన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలను ఆదుకునే చర్యలు చేపట్టింది. రైతు సంక్షేమం దృష్ట్యా రూ.134.02 కోట్లు విడుదల చేసింది. ఈ మొత్తాన్ని సీఎం వైఎస్ జగన్ బటన్ నొక్కి 82,360 మంది రైతు ఖాతాల్లో బుధవారం జమ చేయనున్నారు. ఇప్పటికే వైఎస్సార్ రైతు భరోసా, సున్నావడ్డీ రాయితీ పథకాల ద్వారా గడిచిన నాలుగేళ్ల 11 నెలల కాలంలో రూ.987.7 కోట్లు జమ చేశారు. ఇలా అనేక సంస్కరణల ద్వారా అన్నదాతలకు సీఎం వైఎస్ జగన్ పెద్దపీట వేశారు.

నష్టపోయిన వెంటనే ఆర్థిక సహాయం

ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా నష్టపోయిన రైతులకు ఆ సీజన్ ముగిసేలోపే పరిహారం అందేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు చేపట్టారు. నష్టం ఏదైనా సరే రైతుకు అండగా నిలుస్తూ వెన్నుతట్టేలా కృషి చేస్తున్నారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో ఇలా రైతును ఆదుకున్న ఒక్క సందర్భమూ లేదు. 2017–18 లోని ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు రైతు నెత్తినేస్తే , 2019 తర్వాత సీఎం జగన్ చెల్లించాల్సి వచ్చింది.

నేడు ఖాతాల్లో జమ

రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకర్గాల్లోని 93,966 హెక్టార్లలో దెబ్బతిన్న పంటలకు రూ.134.02 కోట్లు , 82,360 మంది రైతు ఖాతాల్లోకి సీఎం వైఎస్ జగన్ బటన్‌నొక్కి జమచేస్తున్నట్లు ఏడీఏలు లక్ష్మానాయక్, యల్లప్ప, పద్మజ తెలిపారు. 2023 ఖరీఫ్‌లో నష్టపోయిన పంటలకు ఈ నిధులు జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇన్‌పుట్ సబ్సిడీ వివరాలిలా..

నియోజకవర్గం	మొత్తం రైతులు	దెబ్బతిన్న పంటల విస్తీర్ణం (హెక్టార్లలో)	మొత్తం రూ.కోట్లు
రాయదుర్గం	28,306	31,778.6	రూ.47.98
కళ్యాణదుర్గం	27,594	30,858.2	రూ.47.40
ఉరవకొండ	26,460	31,329.2	రూ.38.64

చాలా సంతోషంగా ఉంది



నష్టపోయిన పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించడం చాలా సంతోషంగా ఉంది. ఏ సీజన్‌లో నష్టపోతే ఆ సీజన్ ముగిసేలోపు నష్ట నివారణ చేపట్టడం గర్వకారణం. రైతు సంక్షేమానికి కట్టుబడి ప్రభుత్వం పనిచేస్తుంది. రైతుకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేలా సీఎం వైఎస్ జగన్ కృషి చేస్తున్నారు. రైతులకు ఇలాంటి ప్రభుత్వం అవసరం.

– రాజిరెడ్డి, రైతు, పూలకుంట, గుమ్మఘట్ట మండలం

రైతు పక్షపాతి సీఎం జగన్



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు పక్షపాతి. వారి సంక్షేమం, అభివృద్ధి కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీ లో మాత్రమే వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టారు. వారిని అన్నీ విధా ఆదుకునే చర్యలు చేపట్టారు. పంట నష్టం జరిగితే మా వెంట జగనన్న ఉన్నాడనే నమ్మకం రైతుల్లో కలిగింది. పంట కాలం ముగిసేలోగా పరిహారం అందిస్తుండడం గడిచిన నాలుగేళ్ల 11 నెలల కాలంలోనే చూశాం. టీడీపీ హయంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదు.

– గౌని ఉపేంద్రారెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి

జింక్, పొటాష్ లోపాన్ని అధిగమించాలి



రైతులకు సలహాలు ఇస్తున్న శాస్త్రవేత్తలు

కణేకల్లు: జింక్, పొటాష్ లోపంతోనే వరి పంట ముదురుగా మారి పైరు ఎదుగుదల నిలిచిపోతుందని కళ్యాణదుర్గం కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ శిరీష, సుభాష్, రాయదుర్గం ఏడీఏ లక్ష్మానాయక్, ఏఓ శ్రవణ్‌కుమార్‌లు రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని తుంబిగనూరులో రబీ సీజన్‌లో సాగుచేసిన వరి పంటలను శాస్త్రవేత్తలు, ఏడీఏ, ఏఓలు పరిశీలించారు. వరి పైరు ఎర్రగా మారడాన్ని గమనించిన అధికారులు.. జింక్, పొటాష్ లోపం ఉందని గుర్తించారు. జింక్ లోపం ఉంటే డీఏపీ, యూరియా, కాంప్లెక్స్ ఎంత వేసినా పైరు గ్రహించదన్నారు. చాలా మంది రైతులు కాంప్లెక్స్‌లో 20:20:0:13 వేస్తున్నారని, ఇందులో పొటాష్ ఉండదన్నారు. 10:26:26, 19:19:19 లేదా 14:35:14 ఎరువులు వేయాలన్నారు. యూరియా నాట్లు వేసిన తర్వాత 25 రోజులకు మళ్లీ 45 రోజులకు వేయాలన్నారు. జింక్ లోపం నివారణ కోసం చెలామిన్ జింక్ సల్ఫేట్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు.

ప్రతి హామీ నెరవేర్చిన ఘనత జగన్‌దే



మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి

- సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గంటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటా నిలబెట్టుకుని, పేదలు తలెత్తుకుని బతికేలా పాలన అందిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 1,2 వార్డుల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వార్డు ఇన్‌చార్జ్ దివాకర్, పార్టీ శ్రేణులతో కలిసి 'ఇంటింటికి వైఎస్సార్‌సీపీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలతో లక్షల్లో లబ్ధి చేకూర్చిన దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు.

దగాకోరు చంద్రబాబును నమ్మొద్దు..

2014 ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకొచ్చిన చంద్రబాబు ప్రజలను ఏ విధంగా వంచనకు గురి చేశాడో మర్చిపోకూడదని మెట్టు అన్నారు. సీఎం వైఎస్ జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుంటే.. చంద్రబాబు అండ్‌కో దుర్మార్గపు రాజకీయాలకు తెరతీసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైఎస్సార్‌సీపీ నాయకులు పొరాళ్ల శివకుమార్, వరికూటి హంపారెడ్డి, నాగప్ప, కౌన్సిలర్లు గౌని లావణ్య, శారదాదేవి, శ్రీలక్ష్మీ, పొరాళ్ల గోవిందరాజులు, శ్రీనివాసరెడ్డి, పైతోట సంజీవప్ప, ఐనాపురం మంజునాథ, బండి అజయ్, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, నజీర్, వార్డు ఇన్‌చార్జ్‌లు గోరంట్ల సత్యనారాయణ, నిజాముద్దీన్, బషీర్ అహ్మద్, రామాంజనేయులు, గంగాధర్, పైతోట రఘు, సిద్దప్ప, కొలిమిఆనంద్, బషీర్, మాజీ కౌన్సిలర్లు గోనబావి శర్మాస్, రఘురాం పాల్గొన్నారు.



నేమకల్లులో లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి

అర్హులకు భూమి హక్కులు

బొమ్మనహాళ్: తమ ప్రభుత్వంలో అర్హులందరికీ సాగుభూమికి హక్కులు కల్పిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నేమకల్లులో భూమి పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. మెట్టు మాట్లాడుతూ 56 మందికి 74.78 ఎకరాలకు పట్టాలను ఇచ్చామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పరమేశ్వర, ఎంపీటీసీ చిక్కన్న, వైస్ ఎంపీపీ రమేష్, వీఆర్‌ఓ తిమ్మప్ప, సీనియర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, పయ్యావుల సత్యన్న, జయరామ్‌రెడ్డి, జీఎం. నాయుడు, ఆంజనేయులు, వెంకటేశులు, మాబుసాబ్, ముక్కన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్థలాలు రిజిస్ట్రేషన్ చేయించడం చరిత్రాత్మకం





లబ్ధిదారులకు ఇంటి పట్టా రిజిస్ట్రేషన్ పత్రాలు అందిస్తున్న సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి, కార్యక్రమానికి హాజరైన మహిళలు

- నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: పేదల సొంతింటి కలను నేరవేరుస్తూ, వాటిని పైసా ఖర్చులేకుండా రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని మేజర్ పంచాయతీ కార్యాలయంలో జగనన్న కాలనీలోని 250 మంది లబ్ధిదారుల ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి విశ్వేశ్వరరెడ్డి అందించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఇంటిస్థలాలతో పాటు అసైన్డ్ భూములకు శాశ్వత భూహక్కు కల్పించడం గొప్ప విషయమన్నారు. గత టీడీపీ హయాంలో పయ్యావుల కేశవ్ పేదలకు చెల్లని పట్టాలు ఇచ్చి, మోసగించారన్నారు. తమ ప్రభుత్వం ఉరవకొండలో దాదాపు 10 వేల ఇళ్లు నిర్మించి, మరో ఉరవకొండను నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ అమృత రాజ్, ఎంపీపీ నరసింహులు, సర్పంచ్ లలితమ్మ, జెడ్పీటీసీ ఏసీపార్వతమ్మ, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు గోవిందు, వెంకటేష్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సీసీ వీరన్న, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, పార్టీ పట్టణ అధ్యక్షులు ఏసీ ఎర్రిస్వామి, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ జీఎంఎస్ మీరంబాషా, కోఆప్షన్ సభ్యులు పామిడిసలీం, మాజీ ఎంపీపీ చందాచంద్రమ్మ, ఎంపీటీసీ వన్నూర్‌సాబ్, మేజర్ పంచాయతీ ఈఓ గౌస్‌సాహెబ్‌లు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరిక

కూడేరు: మండలంలోని ఉదిరిపికొండకు చెందిన టీడీపీ నేతలు ఆనంద్‌తో పాటు పలవురు నాయకులు వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం ఉరవకొండలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి , వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ ప్రణయ్‌రెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు వన్నూరప్ప, కిష్టప్ప, ఓబులేసు, కోటేశ్వర, నారాయణ స్వామి, శ్రీనివాసులు, నరేష్ , నాగేంద్ర, రామ్మోహన్, నాగప్ప, కుమ్మర రామ్మోహన్, మారుతి, ధనుంజయ్య తదితరులు పాల్గొన్నారు.



కూడేరు: కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

రేపు యల్లమ్మ విగ్రహ ప్రతిష్ట

కణేకల్లు: గోపులాపురంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో యల్లమ్మదేవి విగ్రహ ప్రతిష్ట గురువారం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఇళ్లు కాదు..ఊళ్లే నిర్మించాం



పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంపీ రంగయ్య, పెనుకొండ ఎమ్మెల్యే శంకరనారాయణ



సమీక్షలో పాల్గొన్న ఎంపీ తలారి రంగయ్య

- కళ్యాణదుర్గం సమన్వయకర్త రంగయ్య

కళ్యాణదుర్గం: నియోజకవర్గంలో ప్రతి నిరుపేదకూ ఇల్లు కట్టించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎంపీ, కళ్యాణదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. మంగళవారం స్థానిక కుమ్మర వీధి, న్యూ ఎస్సీ కాలనీ, కన్నేపల్లి రోడ్డు సచివాలయం, కళ్యాణదుర్గం రూరల్ మండలాల పరిధిలో పార్టీ కార్యాలయంలో అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త మాలగుండ్ల శంకరనారాయణతో కలిసి పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం జగనన్న ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. రూ.కోట్లు వెచ్చించి జగనన్న లే అవుట్‌లలో ఇళ్లు నిర్మించారన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అర్హత కలిగిన నిరుపేదలు సుమారు 150 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. స్థానిక వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయం (సరోజా కాంపౌండ్)లో కళ్యాణదుర్గం రూరల్ మండల పరిధిలోని గ్రామాల్లో 212 మంది నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోపారం శ్రీనివాసులు మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణి, కమిషనర్ నరసారెడ్డి, తహసీల్దార్ శుభకుమార్, ఈఓఆర్డీ బాలాజీ, కౌన్సిలర్లు మహాలక్ష్మి, లక్ష్మన్న, పరమేశ్వరప్ప, కోఆప్షన్ సభ్యులు అఫ్జల్, మమత, నాయకులు తిరుమల వెంకటేశులు, బాలా సోము, మారుతి, నరేంద్రరెడ్డి, రామచంద్ర, వెంకటేష్, పాల్గొన్నారు.

సంక్షేమ లబ్ధిపై ప్రచారం చేయండి

కళ్యాణదుర్గం: నాలుగున్నరేళ్లలో వైఎస్సార్‌సీపీ అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని ప్రతి ఇంటా విస్తృతంగా ప్రచారం చేయాలని సమన్వయకర్త తలారి రంగయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయం (సరోజా కాంపౌండ్)లో కళ్యాణదుర్గం రూరల్ మండలంలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీ వార్డుల వారీగా సమీక్ష నిర్వహించారు. ఎంపీ తలారి రంగయ్య పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లలో వేకువజామునే కలియ తిరిగారు. స్థానిక నాయకులతో కలిసి టీ స్టాల్స్ వద్ద ప్రజలతో మమేకమై టీ సేవిస్తూ స్థానిక పరిస్థితులపై ఆరా తీశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

కళ్యాణదుర్గం: కర్తనపర్తికి చెందిన లింగమ్మ కుటుంబానికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఎంపీ రంగయ్య అందించా రు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో బా ధిత కుటుంబ సభ్యులకు రూ.50 వేల చెక్కు అందించారు. నాయకులు శివన్న, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంపీ తలారి రంగయ్య రాక

కంబదూరు: మండలంలోని వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, వలంటీర్లు, బూత్ కన్వీనర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లతో బుధవారం ఉదయం 10 గంటలకు సమావేశం ఉంటుంది. సమావేశానికి ఎంపీ, నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య హాజరవుతారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు.

వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేస్తాం



బెళుగుప్ప నుంచి కాలువపల్లికి వేలాది మందితో భారీ ర్యాలీగా వస్తున్న యువనేత ప్రణయ్‌రెడ్డి

బెళుగుప్ప: త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఉవరకొండలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తామని పార్టీ యువజన విభాగం రాయలసీమ జోనల్ చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కాలువపల్లి వద్ద వేలాది మందితో విజయ సంకల్పయాత్ర నిర్వహించారు. ఎంపీపీ పెద్దన్న, పార్టీ మండల అధ్యక్షుడు చిన్న మచ్చన్న, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులుతో కలిసి భారీ బైక్ ర్యాలీ చేశారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ర్యాలీ తగ్గుపర్తి, రామసాగరం, అంకంపల్లి, దుద్దేకుంట, కోనంపల్లి తదితర గ్రామాల మీదుగా కాలువపల్లికి చేరుకుంది. కాలువపల్లిలో ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ప్రణయ్‌రెడ్డి మాట్లాడారు.

ఏ మొహం పెట్టుకొని ప్రజల ముందుకొస్తున్నావ్ కేశవ్ .. :

ఎమ్మెల్యేగా ప్రజలు నిన్ను ఎంతో నమ్మకంతో గెలిపిస్తే, స్థానికంగా ఉండకుండా తీరా ఎన్నికలకు మరో నెలరోజుల సమయం ఉండనగా ఓట్లడగడానికి వస్తావా?.. ఏ మొహం పెట్టుకొని ప్రజలను ఓట్లడుగుతావ్ కేశవ్.. అంటూ ప్రణయ్‌రెడ్డి ప్రశ్నించారు. కేవలం రాజకీయం, పదవుల కోసం ప్రజలను మభ్య పెట్టడానికి నీవు, నీ కుటుంబ సభ్యులు వస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు త్రిలోక్‌రెడ్డి, నక్కలపల్లి సర్పంచ్ రామిరెడ్డి, దుద్దేకుంట సర్పంచు రత్నమ్మ, కాలువపల్లి సర్పంచ్ ఎంబీ పెద్దన్న, వెంకటేసులు, మాజీ సర్పంచ్ తిమ్మన్న, బెళుగుప్ప, ఆవులెన్న పీఏసీఎస్ అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, రమణేపల్లి సర్పంచ్ రమేష్, పెద్దన్న, హనిమిరెడ్డిపల్లి సర్పంచ్ ఎర్రిస్వామి, కాల్వపల్లి ఉన్నత పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు మోహన్, శ్రీరంగాపురం సర్పంచ్ సాహితి రెడ్డి, మారుతి, గుండ్లపల్లి ఎంపీటీసీ రేఖమ్మ, వెంకట్ రెడ్డి, సర్పంచ్ పురుషోత్తం,మైనార్టీ విభాగం జిల్లా నాయ కులు ఫక్రుద్దీన్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యువనేత ప్రణయ్‌రెడ్డి

సంక్షిప్త సమాచారం

క్రీడా సామగ్రి అందజేత

బెళుగుప్ప: బెళుగుప్ప జెడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఆర్డీటీ ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి మంగళవారం అందించారు. ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ సుబ్బారావు, ఆత్మకూరు ఏటీఎల్ సురేంద్ర చేతుల మీదుగా హెచ్‌ఎం వెంకటప్రసాద్‌కు క్రీడా సామగ్రి అందించారు. ఆర్‌డీ మాట్లాడుతూ క్రీడలకు సంస్థ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

రాయదుర్గం రూరల్: స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ విద్యావతి అధ్యక్షతన బుధవారం మండల ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ అల్లాబకాష్ తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి ఎంపీటీసీ, కో ఆప్షన్ సభ్యులు, జెడ్పీటీసీ, గ్రామ సర్పంచ్ లు , మండల స్థాయి అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

తాగునీటి సరఫరాకు చర్యలు

కూడేరు: మండలం కడదరకుంటలో ప్రజలకు మంచి నీరు సరఫరా చేసేందుకు 'గడప గడపకూ మన ప్రభుత్వం' నిధులు రూ.9 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు జెడ్పీటీసీ సభ్యురాలు తుప్పటి అశ్విని మంగళవారం తెలిపారు. బీసీ, స్కూల్ వద్ద మంచి నీటి కోసం బోర్లు వేశామని, ఎస్సీ కాలనీలోనూ బోరు వేసి, మోటార్లు బిగించి ప్రజలకు తాగునీటిని అందిస్తామన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

కూడేరు: స్థానిక బస్టాండ్‌లో స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి (నాబార్డు) సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యతపై మంగళవారం రాత్రి అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంక్‌లో సేవింగ్స్ ద్వారా ఖాతాదారులకు కలిగే ప్రయోజనాలపైన , బీమా పథకాలపైనా అధికారులు వివరించారు. పీఎంజేడీవై, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకాలపై తెలియజేశారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

కళ్యాణదుర్గం రూరల్: కమాక్కపల్లికి చెందిన త్రిష (20) అనంతపురం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. ఇటీవల కంబదూరు మండలం గుద్దిళ్లలో క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. అనంతపురంలో మెరుగైన చికిత్స పొందుతూ మృతిచెందింది.

తాగునీటి సమస్య పరిష్కారంపై హర్షం

వజ్రకరూరు: స్థానిక బలిజవీధిలో తాగునీటి సమస్య పరిష్కారంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. వైస్ ఎంపీపీ సుశీలారాణి, సర్పంచు మోనాలిసా, ఉప సర్పంచు మధురెడ్డి, ఎంపీటీసీ ఫిరోజ్ బాను, వార్డు సభ్యుడు అచ్చనాల మధుసూదన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం కాలనీలో ఎంపీటీసీ ఫిరోజ్ బాను, గ్రామ కార్యదర్శి శ్రీధర్‌రావు తదితరులు పర్యటించారు.

శ్రీశైల పాదయాత్రికులకు అన్నదానం

రాయదుర్గంటౌన్: శ్రీశైలం మహా క్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కాలినడకన వెళ్లే యాత్రికులు, శివమాలధారులకు రాయదుర్గం మండలం నేత్రపల్లి కాంతారెడ్డి మిత్ర బృందం అన్నదానం ఏర్పాటు చేశారు. 13 ఏళ్ల నుంచి వెంకటాపురం–శ్రీశైలం మార్గంలోని ఫారెస్టు (హటకేశ్వరం వద్ద)లో మంగళవారం నుంచి అన్నదానం ప్రారంభించారు. రాయదుర్గం నుంచి మధుసూదనరెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున, రామకృష్ణారెడ్డి, మోపూరి వెంకటేశులు, యోగానంద గౌడ, మల్లాపురం వెంకటేశులు, లక్ష్మీనారాయణ, తిప్పారెడ్డి, కృష్ణమూర్తి, జనార్దన, నేత్రపల్లి రఘు, ఉస్మాన్ తదితరులు అన్నదాన సేవ చేస్తున్నారు.